నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12






# అసైన్డ్

- బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అసైన్డ్ రైతులకు వరాలు
- భరోసానిచ్చిన అసైన్‌మెంట్ భూములపై ఆంక్షల సడలింపు ప్రకటన
- ఆనందపడుతున్న దళిత, గిరిజన, బీసీ వర్గాలు
- గత ప్రభుత్వాల హయాంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..
- దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా పూర్తి హక్కులు లేకపాయె..
- సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయంపై సర్వత్రా హర్షం

వారికి దశాబ్దాలుగా వారసత్వంగా వచ్చిన అసైన్డ్ భూములే ఆధారం. ఏళ్లుగా సాగు చేసుకుంటూ పంటలు పండించుకోవడమే తప్ప కుటుంబ అవసరాలకు ఆ భూమిని అమ్ముకునేందుకు వీలుండదు. బ్యాంకులు లేదా బయటి వ్యక్తులకు తనఖా పెట్టేందుకు అవకాశం ఉండదు. ఒక తరం నుంచి మరో తరం అనుభవించే అవకాశం ఉందే తప్ప పేరు మార్పిడి, బదలాయింపులకు తావే ఉండదు. గత ప్రభుత్వాలు ఏనాడూ అసైన్డ్ భూముల గురించి పట్టించుకోలేదు. అసైన్డ్ రైతుల గోడు విన్న పాపాన పోలేదు. తొలిసారి బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అసైన్డ్ భూముల హక్కుల గురించి మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలను సడలిస్తామని ప్రకటించారు. దీంతో ఉమ్మడి జిల్లాకు చెందిన అసైన్డ్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూములపై పూర్తిస్థాయి హక్కులు వస్తే తమ భూముల విలువ పెరుగుతుందని, అవసరాలకు భూమిని విక్రయించుకోవచ్చని, రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా దొరుకుతుందంటున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నారు.

*- ఖమ్మం, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

వివరాలు IV లో..



### భూమి విలువ పెరుగుతుంది..

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అసైన్డ్ భూములకు సంబంధించిన నిబంధనలను సడలిస్తామని అసైన్డ్ రైతుల్లో కొత్త ఆశలు కల్పించారు. మాకు అసైన్డ్ భూమి కొంత ఉంది. మేము వారసత్వంగా ఒక తరం నుంచి మరో తరం భూమిని అనుభవించడానికి వీలు ఉండేది కానీ, అవసరానికి విక్రయించుకునే వెసులుబాటు ఉండేది కాదు. నిబంధనలు మమ్మల్ని ఎంతో ఇబ్బంది పెడుతున్నాయి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుని నిబంధనలను సడలిస్తే అసైన్డ్ రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. మా భూముల విలువ కూడా పెరుగుతుంది. మా కుటుంబాలకు ఆర్థిక భరోసా దొరుకుతుంది.

– షేక్ బికారి, రైతు, అంజనాపురం, బూర్గంపహాడ్ మండలం, భద్రాద్రి జిల్లా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్. పక్కన ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు రాములునాయక్, సండ్ర వెంకటవీరయ్య

కాంగ్రెస్ పార్టీ 'గ్యారెంటీలు'

# బీఆర్ఎస్ సంక్షేమ పథకాల కాపీ

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో 'గ్యారెంటీలు' చిత్తు
- కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాల కొనసాగింపు
- పదికి పది అసెంబ్లీ స్థానాలూ బీఆర్ఎస్సే గెలుచుకుంటుంది
- ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8వ పేజీలో

## ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడతాం

- డబ్బు సంచులతో వచ్చే దొంగలను ప్రజలు విశ్వసించరు
- సీనియర్ ఎమ్మెల్యేగా వనమాకు సీఎం వద్ద ఆదరాభిమానాలు
- సీఎం కేసీఆర్ సభకు భారీగా జన సమీకరణ
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

8




మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. పక్కన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

8

## ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలి

- ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్



దుర్గతి నాశిని.. సద్గతిదాయిని

## గజలక్ష్మీ నమోస్తుతే

- భద్రాద్రి రామయ్య సన్నిధిలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు
- గజలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ
- నేడు ధనలక్ష్మి అలంకరణ

వివరాలు 08 లో..

